చిన్నయ్య కుటుంబాన్ని ఆదుకోండి: సీపీఐ

విశాలాంధ్ర - విశాఖ: కరోనా వల్ల అప్పులపాలై ఆత్మహత్య చేసుకున్న కొమ్మూరు చిన్నయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని కలెక్టర్‌కి సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు విజ్ఞప్తి చేశారు. పద్మనాభం మండలం ఏనుగులపాలెంలో నివాసం ఉంటున్న కొమ్మూరు చిన్నయ్య కుటుంబం మొత్తం ఫిబ్రవరి 10వ తేదీన అప్పుల బాధలు భరించలేక ఆత్మహత్యకు పాల్పడగా కుటుంబ యజమాని చనిపోయారని, భార్య మంగమ్మ (40), కుమార్తె అనుప్రియ (19), మానస (17) ప్రాణాపాయం నుండి బయటపడ్డారని తెలిపారు. కరోనాకు రెండు నెలల ముందు కుటుంబ పోషణ కోసం అప్పులు చేసి టాటా మ్యాజిక్ వాహనాన్ని 8 లక్షలు పెట్టి కొనుగోలు చేసారని తెలిపారు. కరోనా వల్ల ఆ వాహనం మూలన పడటంతో రెండేళ్లలో చేసిన అప్పుపై వడ్డీ పెరిగి తీర్చలేక పోవడం, అప్పు ఇచ్చిన వారి నుండి తీవ్ర ఒత్తిళ్లు రావడంతో చివరికి దానిని కూడా అమ్మేసి కొంత అప్పు తీర్చారని తెలిపారు. ఆదాయం రాకపోవడంతో మిగిలిన అప్పు తీర్చటానికి చేసిన అప్పు వడ్డీతో కలిపి 15 లక్షలకు చేరడంతో వాటిని తీర్చటానికి అవకాశం లేక కుటుంబం మొత్తం ఆత్మహత్యకు సిద్ధపడ్డారని అన్నారు. ఇద్దరి పిల్లలు చదువుల్లో టాపర్స్‌గా ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం కేజీహెచ్‌లో బీఎస్సీ నర్సింగ్, ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ చదువుతున్న ఆ ఇద్దరి పిల్లల చదువులు కూడా కొనసాగడం కష్టంగా ఉందని, కుటుంబ పోషణ కూడా చేసుకోలేని స్థితిలో ఆ కుటుంబం ఉందని చెప్పారు. ఈ పరిస్థితులను అర్థం చేసుకొని ఆ కుటుంబాన్ని తగిన విధంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

16న జరిగే పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అవలంబిస్తున్న రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న జరిగే పారిశ్రామిక సమ్మెను, గ్రామీణ బందును జయప్రదం చేయాలని ఏఐటీయూసీ పిలుపునిచ్చింది. స్థానిక సీపీఐ కోడుగంటి గోవిందరావు భవన్లో ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ వై.ఎస్.భద్రం అధ్యక్షతన జరిగిన స్థాయి సమావేశంలో సీపీఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీ.ఎస్.జె.అచ్యుతరావులు ముఖ్యఅతిథిలుగా పాల్గొని మాట్లాడారు. రైతులను, వారి భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించి వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయడానికి మూడు నల్ల చట్టాలను తీసుకురాగా రైతులు సంవత్సరానికి పైగా ఢిల్లీ నడిబొడ్డులో ఆందోళన చేసి ఆ చట్టాలను రద్దు చేయించుకున్నారన్నారు. కాగా పోరాడి ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్నా 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా కుదించి కార్మిక హక్కులు కాల రాయాడానికి కేంద్రం పన్నాగం పన్నిందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు లేకుండా చేశారన్నారు. మహిళల పై, మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయన్నారు. కులం పేరుతో మతం పేరుతో మనుషుల మధ్య ద్వేషాలు రెచ్చగొట్టి చోద్యం చూస్తుందన్నారు. ఈ సందర్భంగా గోడపత్రిక విడుదల చేశారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కే.సత్యాంజనేయ, పెంట కోట. సత్యనారాయణ, జి.ఏసుదాసు, కే లక్ష్మణ, వివిధ కార్మిక సంఘాల నాయకులు వి.ఎన్.ప్రసాద్, శరగడం సుబ్రహ్మణ్యం నేస్తాలు, పరదేశి, మూర్తి, శ్రీరామదాసు అబ్బులు, తాకాసి వెంకటేశ్వరరావు, వాసు, అప్పలరాజు, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

పెదగంట్యాడ: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ నేతలు పిలుపునిచ్చారు. పెద గంట్యాడ పాతిన సన్యాసిరావు భవన్‌లో సోమవారం గోడపత్రికను ఆవిష్కరించారు. ఏఐటీయూసీ జిల్లా నాయకులు కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ నరేంద్ర మోదీ అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశ వ్యాప్త సమ్మె, బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యేల్లెటి శ్రీనివాసరావు, కె.రాజబాబు, జి.ఆనంద్, కె.అచ్యుత రావు, అప్పారి విష్ణుమూర్తి, వై.దేముల్లు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాల మేనిఫెస్టో రాష్ట్ర ప్రజలకు రక్షణ కవచం

విశాలాంధ్ర - చింతపల్లి: టీడీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన బాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీతో సూపర్ సిక్స్ పథకాల మినీ మేనిఫెస్టో రాష్ట్ర ప్రజలకు రక్షణ కవచమని రాష్ట్ర కార్యదర్శి ఎంవీవీ ప్రసాద్ అన్నారు. ఆ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు బేరా సత్యనారాయణ ఆధ్వర్యంలో మండలంలోని అన్నవరం వారపు సంతలో గిరిజనులకు టీడీపీ ప్రతిష్టాత్మకంగా విడుదల చేసిన సూపర్ 6 మినీ మ్యానిఫెస్టోను గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి అటకెక్కిందన్నారు. సంక్షేమం ముసుగులో ఆ పార్టీ నాయకులు దొరికినంత దోచుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కుడుముసారి మాజీ ఎంపీటీసీ మర్రి బింగు, అన్నవరం మాజీ ఎంపీటీసీ పొత్తూరు దేవయ్య, సీనియర్ నాయకుడు వెలుసూరి సోమయ్య, తెలుగు యువత కార్యదర్శి బోనంగి మూర్తి పాల్గొన్నారు.

వికలాంగ ఓటర్లకు ప్రత్యేక ఏర్పాట్లు చేయండి

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలంలో పెద్దిపాలెం పంచాయతీలో శనివారం రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తనిఖీలు నిర్వహించారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల అధికారి ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన చర్యలు చేపట్టడానికి అధికారులు పరిశీలించాలని సూచించారు. పెద్దిపాలెం గ్రామంలో పోలీస్ కేంద్రం 86, 87 కేంద్రాలను పరిశీలించి, వికలాంగులకు ప్రత్యేకమైన ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ భాస్కర్ రెడ్డి, తహశీల్దార్ హేమంత్ కుమార్, ఆర్ఐ మణికంత, శ్రీనివాస్, వీఆర్వో శ్రీనివాస్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చీకటి జీవోలతో రైతులను మోసం చేయడం తగదు

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల నియోజకవర్గంలో పెద్దేరు రిజర్వాయరు ఎడమ కాలువ 84,4 కోట్లు రూపాయలతో అబివృద్ధి చేస్తామని 9,50 కోట్లతో కుడి కాలువ 4 ఎల్ఎ ద్వారా ఎల్.గంగవరం ఓంద్రువీది, ఎల్.కృష్ణపురం, గదబవీది పాత గవరవరం, కాకంకోట, కోండ్లపాడు గ్రామాలకు అసంపూర్తిగా నిలిచిపోయి కాలువ పనులు పూర్తిచేసి సాగునీరు అందిస్తామని చీకటి జీవోలు తీసుకొచ్చి రైతులను మోసం చేస్తారా అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి.వెంకన్న హెచ్చరించారు. పెద్దేరు ఎడమ కాలువ పనులు అబివృద్ధికి 84.4 కోట్లుతో అబివృద్ధి చేస్తామని ఉపముఖ్యమంత్రి బూడిముత్యాలు సమక్షంలో గత ఏడాది జీవో నెంబరు 120 తీసుకు వచ్చారని, నేటికీ పది నెలలుగా ఎందుకు పనులు ప్రారంభించలేదని ప్రశ్నించారు. మాడుగుల నియోజకవర్గంలో రైవాడ ఇసుక గెడ్డ, పాలగెడ్డ, గోర్రిగెడ్డ, తారకరామా పెద్దేరు మరెన్నో ప్రాజెక్టులు ఉన్నా ముంత్రి నిర్లక్ష్యంతో ఎటువంటి అబివృద్ధి చెందకుండా ఉండి పోయాయని తెలిపారు.

లక్షకు పైగా పశువులకు చికిత్స చేసిన ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: భారతదేశంలోని ప్రముఖ ఎన్‌బీఎఫ్‌సీలలో

ఒకటైన ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కో లిమిటెడ్ (గతంలో ఫుల్లర్టన్ ఇండియా క్రెడిట్ కో. లిమిటెడ్), తమ 6వ పశు వికాస్ డే (పివిడి)ని నిర్వహించింది. దేశంలో ఒకే రోజు నిర్వహించిన అతి పెద్ద పశు సంరక్షణ శిబిరమిది. ఈ శిబిరాలను 14 రాష్ట్రాల్లోని 460 కి పైగా ప్రదేశాలలో ఏకకాలంలో నిర్వహించారు. 1 లక్షకు పైగా పశువులకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించారు. భారతదేశంలో 8 కోట్ల కంటే ఎక్కువ కుటుంబాలు నేరుగా పాడి పరిశ్రమతో సంబంధం కలిగి ఉన్నాయి. శ్రామిక శక్తిలో 70 శాతం మహిళలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ మహిళల కృషిని స్మరించుకునేందుకు, 6వ పశు వికాస్ దినోత్సవాన్ని 'పాడిపరిశ్రమలో మహిళలు' నేపథ్యంతో వేడుక చేసుకున్నారు. ఈ కార్యక్రమం ఈఎస్‌జీ ఫ్రేమ్‌వర్క్‌లోని 'సామాజిక' కోణాన్ని ప్రతిబింబిస్తుంది.

సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేయాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట: నిధులు దుర్వినియోగానికి పాల్పడుతున్న సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేయాలని మండలంలోని వెంకటనగరం గ్రామానికి చెందిన మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపిల్లి శ్రీనివాసరావు, పంచాయతీ వార్డు సభ్యులు జిల్లా కలెక్టర్‌కు స్పందనలో ఫిర్యాదు చేశారు. పంచాయతీలో పారిశుద్ధ్యం, లైటింగ్, కుళాయిలు, రక్షిత మంచినీటి ట్యాంకులు శుభ్రం చేయకుండా చేసినట్లుగా నిధులు డ్రా చేస్తున్నారని తెలిపారు. గ్రామసభలు పెట్టకుండా, వార్డు సభ్యులకు తెలియకుండా, టెండర్లు పిలవకుండా పంచాయతీ నిధులతో పనులు చేస్తూ దుర్వినియోగానికి పాల్పడుతున్నారని కలెక్టర్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామంలో విచారణ నిర్వహించి నిధులు దుర్వినియోగానికి పాల్పడిన సర్పంచ్‌పై చర్యలు తీసుకుని, చెక్ పవర్ రద్దు చేయాలని చోడిపిల్లి శ్రీనివాస్, పిరాది శ్రీను, సూరాడ శివయ్య, పి. గోవిందమ్మ, ఎస్. జ్యోతి, ఎం.నూకరత్నం తదితరులు డిమాండ్ చేశారు.

జర్నలిస్టుపై దాడి చేసిన వారిపై కేసు

విశాలాంధ్ర - పెదబయలు: జర్నలిస్టుపై దురుసుగా ప్రవర్తించిన వారిపై కేసు నమోదు చేశామని స్థానిక ఎస్ఐ మనోజ్ కుమార్ తెలిపారు. పెదబయలు మండల పరిధిలోని గత నెల 25న బొండాపల్లి పంచాయతీ, తొట్టొడి పుట్టు గ్రామంలో బైక్ యాక్సిడెంట్ జరిగింది. అదే సమయంలో కొద్ది సేపు తరువాత మద్ద గరువు సంత ముగించుకొని (వయా) గోమంగి నుండి పెదబయలు బైక్ మీద వస్తున్న విలేకరి ప్రమాద సంఘటన స్థలంలో వివరాలు సేకరిస్తుండగా లక్ష్మీపేట పంచాయితీ పుటూరు గ్రామవాసులు అర్లాబు బుజ్జయ్య, ఆర్లాబు రామకృష్ణలు దాడి చేశారని, స్థానిక పాత్రికేయుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలి

విశాలాంధ్ర - అనంతగిరి: మండలంలోని కొండిబ పంచాయతీ టైడా అంగన్వాడీ కేంద్రాన్ని విశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ జి.చిన్మయిదేవి సోమవారం పరిశీలించారు. అంగన్వాడీ కేంద్ర రిజిస్టర్లను తనిఖీ చేశారు. నులిపురుగుల మాత్రలపై కార్యకర్త మంజులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులతో సమావేశమై పౌష్టికాహారం సక్రమంగా అందుతుందా అని ఆరా తీశారు. కార్యక్రమంలో సీడీపీఓ సంతోషికుమరి, ఏసీడీపీఓ అచ్యుతమాంబ, సూపర్వైజర్ శాంతి ప్రియ, అంగన్వాడి కార్యకర్త పి. మంజుల,సహాయకురాలు సీతమ్మ పాల్గొన్నారు.

డీఎస్సీ అప్రెంటిస్ జీవో పత్రాల దగ్ధం

విశాలాంధ్ర - దుంబ్రిగుడ: డీఎస్సీ 2024 నోటిఫికేషన్లో రెండేళ్ల అప్రంటిస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ యూటీఎఫ్ శ్రేణులు నిరసన వ్యక్తం చేస్తూ జీవో పత్రాలను సోమవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మహేశ్వరరావు మాట్లాడుతూ దుర్మార్గమైన అప్రెంటిస్ విధానాన్ని ప్రభుత్వం వునరుద్ధరించడం తగదన్నారు. నాలుగున్నర ఏళ్లుగా ఒక్క డీఎస్సీ ప్రకటించని ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికలు సమీపించడంతో నిరుద్యోగ యువతకు కంటి తుడుపుగా ఉపాధ్యాయ ఉద్యోగాలు (డీఎస్సీ) ప్రకటించి మోసం చేస్తుందన్నారు. అప్రెంటిస్ విధానాన్ని ప్రభుత్వం తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బాలక్రిష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు కన్నయ్య, గౌరవ అధ్యకుడు సుబ్బారావు, రమణమ్మ, మేఘనాథ్, సీతన్న, మధు తదితరులు పాల్గొన్నారు.

ఏయూను సందర్శించిన ఎన్ఐఏఏ చీఫ్ సైంటిస్ట్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని అమెరికాకు చెందిన నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్(ఎన్ఏఏఏ) చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ విజయ్ తల్లా ప్రగడ సందర్శించారు. ముందుగా చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఏయూ వాతావరణ శాస్త్ర విభాగాన్ని సందర్శించి, అక్కడ ఆచార్యులతో కొద్దిసేపు సంభాషించారు. ఏయూ వాతావరణ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న పరిశోధనలు, పరిశోధన వసతులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విజయ్ తల్లాప్రగడ మాట్లాడుతూ వర్సిటీ పూర్వవిద్యార్థిగా తాను వర్సిటీ సాధించిన ప్రగతి పట్ల అమితమైన సంతోషాన్ని, సంతృప్తిని వ్యక్తం చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, ఏయూ వాతావరణశాస్త్ర విభాగాధిపతి ఆచార్య పి.సునీత, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రీ బాపనమ్మ అమ్మవారి పండుగ

విశాలాంధ్ర - అచ్యుతాపురం : మత్స్యకార గ్రామమైన పూడిమడక నాలుగు గ్రామాలలో అన్ని వర్గాల ప్రజలు, గ్రామ పెద్దలు ఏకమై శ్రీ బాపనమ్మ అమ్మవారు పండగ మంగళవారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అమ్మవారి పండగ వారం రోజులు తర్వాత మారువారం వరకు మాంసాహారం తినకుండా నిష్టగా ఉంటారు. పండుగ రోజు అమ్మవారు నాలుగు గ్రామాలు తిరిగిన తర్వాత కడపాలెం శతకంపట్టు వద్ద రథం తిరిగి గుడికి వెళ తుంది. పండుగ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

భారత రత్న పీవీకి ఘన నివాళి

విశాలాంధ్ర - ఎలమంచిలి: తెలుగువారి ఆత్మగౌర వాన్ని దేశం నలుదిశల చాటిన మహనీయుడు పీవీ నరసింహారావు అని ఎలమంచిలి ఎమ్మెల్యే వివి రమణమూర్తి రాజు కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం పీవీ నరసింహారావుకు భారతరత్న అవార్డు ప్రకటించిన సందర్భంగా సోమవారం ఎలమంచిలి పివి కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న పివి విగ్రహానికి ఎమ్మెల్యే కన్నబాబు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు భారత ప్రధానిగా చేపట్టిన అనేక సంస్కరణలను ఆయన గుర్తు చేశారు. గాయత్రి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార వర్మ, ఎంపీపీ బోదుపు గోవిందు, మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త, బెజవాడ నాగేశ్వరరావు, ట్రస్ట్ అధ్యక్షులు సిహెచ్ సోమేశ్వరరావు, ఆడారి పూరి జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆసరా చెక్కులు పంపిణీ



విశాలాంధ్ర - గొలుగొండ: మండలంలో స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ఆధ్వర్యంలో వైయస్సార్ ఆసరా నాలుగో విడత పథకాన్ని గొలుగొండ మండలంలో ప్రారంభించారు. ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆడబిడ్డకు జగనన్న తోడుగా ఉంటున్నారన్నారు. గొలుగొండ మండలంలో 10,799మంది మహిళలకు వైయస్సార్ ఆసరా ద్వారా ఏడు కోట్ల 18 లక్షలు రూపాయలను విడుదల చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత, స్థానిక సర్పంచ్ ఎంపీటీసీలు, వైసీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఠా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - విశాఖ: ముఠా, జట్టు, హమాలీ, కళాశీలకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎం.మన్మధరావు కోరారు. కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం ముఠా కార్మికులు ధర్నా నిర్వహించి, కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ముఠా కార్మికులు లక్షలాది మంది ఉన్నారన్నారు. వీరంతా ట్రాన్స్ పోర్ట్, ఐరన్, సిమెంటు షాపుల్లో, మార్బుల్, టైల్స్ షాపుల్లోను, బస్టాండు, రైల్వే స్టేషన్ల లోనూ, లోడింగ్, అన్ లోడింగ్ పనులు చేస్తున్నారని అన్నారు. కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర ప్రభుత్వాలు 'హెడ్ లోడ్ యాక్ట్' ద్వారా ముఠా కార్మికులకు సంక్షేమ చట్టాన్ని అమలు చేస్తూ సౌకర్యాలు కల్పిస్తున్నాయని తెలిపారు. మన రాష్ట్రంలో కూడా ఆ విధంగా చట్టాన్ని రూపొందించాలని ముఠా కార్మికులు కోరుతున్నారని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి భవన యజమానుల నుంచి వసూలు చేసిన సెస్‌ని వర్కర్స్ సంక్షేమానికి వినియోగించాలని అన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే.రెహమాన్, ముఠా కార్మి కుల మేస్త్రీలు బి.సాంబయ్య, ఎం.చిట్టిబాబు, జి.సూరిబాబు పాల్గొన్నారు.

ప్రమాద బాధితులకు రూ.59 లక్షలు పరిహారం

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: పబ్లిక్ ట్రాన్స్ పోర్టు (ఆర్టీసి) బస్సు ప్రమాద బాధితులకు రూ.59 లక్షల పరిహారం పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. 2023 ఆగస్టు 20వ తేదీన పాడేరు మండలం మోదాపల్లి పంచాయతీ పరిధిలోని ఘాట్ రోడ్డులో ఏపీఎస్ ఆర్టీసీ (ఏపి 31 జెడ్ 0285) ప్రమాదానికి గురైన సంఘటన విధితమే. ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు కుటుంబాలకు ఒక్కొరికి రూ.10 లక్షల చొప్పున అప్పట్లోనే పంపిణీ చేశామన్నారు. బస్సు ప్రమాద బాధితులు 31 మందికి రూ.39 లక్షల పరిహారాన్ని సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మితో కలిసి బాధితులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాధితులకు రూ.59 లక్షలు పరిహారం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింద న్నారు. మిగిలిన 31 మందిలో తీవ్రంగా గాయ పడిన ఇద్దరికి రూ.5 లక్షల చొప్పున, స్వల్ప గాయాలైన 29 మంది బాధితులకు రూ.లక్ష చొప్పున పరిహారం అందిస్తున్నామన్నారు.

విశాఖ రేంజ్ డీఐజీగా విశాల్ గున్నీ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - విశాఖ క్రైం: ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా ఐపీఎస్ అధికారులు బదిలీల్లో భాగంగా విశాఖ రేంజ్ డీఐజీగా విశాల్ గున్నీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ డీసీపీ (లా ఆర్డర్)గా పనిచేస్తూ పదోన్నతిపై వచ్చారు. విశాఖపట్నం రేంజ్ ఐజీగా విధులు నిర్వహిస్తున్న ఎస్.హరికృష్ణ ని డీజీపీ కార్యాలయంలో ఐజీ పర్సనల్‌గా బదిలీ చేశారు. 2010 ఐపీఎస్ బ్యాచ్‌కి చెందిన విశాల్ గున్ని 2013 నుండి 2015 వరకు నర్సీపట్నం సబ్ డివిజన్ ఏఎస్పీగా, పదోన్నతిపై ఓ.ఎస్.డి గా విశాఖపట్నం రూరల్ జిల్లాలో పనిచేసిన అనుభవం ఉంది. విశాల్ గున్నీ మీడియాతో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పని చేస్తానని, పోలీస్ స్టేషన్ స్థాయిలో అందరికీ న్యాయం జరిగేలా చేయటమే తన ప్రథమ కర్తవ్యం అని తెలిపారు. అదేవిధంగా మన్యం, పాడేరు వంటి ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. గంజాయిని నిర్మూలించేందుకు ప్రత్యేకంగా దృష్టి పెడతాన న్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం డీఐజీని రేంజ్ పరిధిలోని 5 జిల్లాల ఎస్పీలు, పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

నిబంధనలు అతిక్రమిస్తే కేసులు

విశాలాంధ్ర - సింహాచలం: సింహాద్రి అప్పన్న కొండపైకి అన్యమత వాహనాలకు ప్రవేశం లేదు అంటూ హెచ్చరిక బోర్డును ప్రధాన టోల్ గేట్‌ను కార్యనిర్వహణాధికారి ఎస్.శ్రీనివాస మూర్తి ఏర్పాటు చేయించారు. భవిష్యత్‌లో ఎటువంటి విమర్శలకు తావు లేకుండా సింహాచలం దేవస్థానం అధికార విభాగం కూడా గట్టి చర్యలకు దిగింది. ఇకపై ఎస్.వి.ఎల్.ఎం.ఎస్.డి నిబంధనలకు విరుద్ధంగా పరమత పుస్తకాలు, కరపత్రాలతో సింహగిరికి వచ్చేవారిని టోల్‌గేట్‌లోనే కట్టడి చేయాలని అధికారులు నిర్ణయించారు. అలాంటి వారు పట్టుబడితే చట్ట ప్రకారం కేసులు కూడా నమోదు చేయాలని నిర్ణయించారు. కొండక్రింద టోల్ గేట్ ప్రవేశద్వారం వద్ద వాహనాలను గుర్తించి వెనక్కు పంపే చర్యలు ఇప్పటికే తీసుకున్నామని పేర్కొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం

విశాలాంధ్ర - భీమిలి: కలిగొట్ల శ్రీదేవి జయంతి సందర్భంగా కలిగొట్ల స్విగ్ర్‌శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8వ రక్తదాన శిబిరం నిర్వహించారు. "విశాఖ బ్లడ్ సెంటర్" ద్వారా 75 మంది రక్త దాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమం బ్లడ్ బ్యాంక్ కన్వీనర్ రవి శంకర్ అండ్ టీమ్ పర్యవేక్షణలో జరిగింది. జి.శ్రీనివాస్ విశాఖ హార్బర్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చేతుల మీదుగా ప్రారంభించారు. దివిస్‌కు చెందిన పలువురు ఉద్యోగులు, అలియన్స్ కాలేజ్ విద్యార్థులు, ఫౌండేషన్ సభ్యులు రక్తాన్ని దానం చేశారు. ఫౌండేషన్ తర పున రక్తదాతలకు 2.50 లక్షల ఇన్సూరెన్స్, కవరేజ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్, కలిగొట్ల సూర్యనారాయణ మూర్తి, కలిగొట్ల భానోజీ రావు, కలిగొట్ల శ్రీనివాసరావు, కె.చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

స్థానికులకే వైసీపీ టికెట్ కేటాయించాలి

విశాలాంధ్ర - యస్.రాయవరం: పాయకరావుపేట నియోజకవర్గం వైసీపీ టికెట్ స్థానికులకు కేటాయించాలని నియోజవర్గంలో కార్యకర్తలు, అభిమానులు నిరసన తెలియజేశారు. సోమవారం సాయంత్రం అడ్డ రోడ్డు జంక్షన్‌లో నిరసన తెలియజేసి నినాదాలు చేశారు. ఈ నియోజకవర్గంలో స్థానికులు చాలా కాలంగా ఎమ్మెల్యేగా లేకపోవడంతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. స్థానికులకు ఇక్కడ కేటాయించడం వల్ల ప్రజలకు మరింత సేవలు చేసే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి, పాయకరావుపేట, ఎస్.రాయవరం మండలాల నుండి అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్ల పరిశీలన

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఉత్తర నియోజకవర్గం పరిధిలో పలు పోలింగ్ స్టేషన్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా పరిశీలించారు. ఏఆర్వోల శిక్షణ కార్యక్రమం నిమిత్తం సోమవారం విశాఖపట్టణం విచ్చేసిన ఆయన జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జునతో కలిసి ఉత్తర నియోజవర్గ పరిధిలోని వసంతబాల పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. అక్కడ కల్పించిన వసతుల గురించి ఆరా తీశారు. అన్ని చోట్లా వికలాంగులు సులభంగా కేంద్రం లోపలకు చేరుకునేందుకు అనువుగా ర్యాంపులు ఉండాలన్నారు. ఆయన వెంట ప్రత్యేక ఉప కలెక్టర్ డి.అఖిల, స్థానిక రెవెన్యూ అధికారులు, బీఎల్వోలు తదితరులు ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

విశాలాంధ్ర - పరవాడ: ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని సీఐ ఎస్. బాల సూర్యారావు సూచించారు. సోమవారం పరవాడ బాయ్స్ హైస్కూల్లో విద్యార్థినీ విద్యా ర్థులకు సైబర్ క్రైమ్, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ట్రాఫిక్ సిగ్నల్స్, స్టాప్‌లైన్, ఫ్రీలెఫ్ట్, ఆపరేషన్ రోప్ వంటి నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించి మోటారు వెహికిల్ చట్టంలో వచ్చిన మార్పులను వివరించారు. హెల్మెట్ ధరించడంతో పాటు విద్యార్థులు తప్పనిసరిగా వాహన ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకుని నిబంధనలు పాటించాల న్నారు. అనంతరం ఎస్.ఐ టి.మల్లేశ్వరరావు సిబ్బందితో కలిసి విద్యార్థులకు సైబర్ క్రైమ్, ట్రాఫిక్ నిబంధనలపై క్విజ్ నిర్వహించారు. ఇందులో సరైన సమాధానాలు చెప్పిన పదవ తరగతి విద్యార్థులు బొంగు కార్తీక్, బైరెడ్ల కుష్వంతులకు రూ. 500ల చొప్పున నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో పరవాడ పోలీస్ సిబ్బంది, హెచ్.ఎం బి.అప్పల నాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF PRINCIPAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM

E.P.138/2014 in OS.37/2014
E.A.1368/2019 in EA.895/2023

BETWEEN:
Bhimareddy Srikantha Reddy
Akkiti Krishna Reddy
Claim Petitioners

AND:
1. Nimmakayala Nageswara Rao
DHR/Respondent
2. K.Rama Koteswara Rao
JDR/Respondent

To
R2
Kalapala Rama Koteswara Rao S/o late Bosu, D.No.39-22-34/2 Madhavadhara VUDA Colony, Vissakhapatnam.

NOTICE

Please take notice that the above named claim petitioners filed the above EA.1368/2019 against you declare that petitioners are the absolute owners of the petition schedule property having absolute right, title and possession over it and for permanent injunction restraining you from ever interfering with the petitioners peaceful possession and enjoyment of the petition schedule property. The said matter is coming for your appearance and stands posted to 1-3-2024. On that day you personally or through an Advocate attend before the above Honourable court at 10-30 A.M. failing which the Honourable court is decided under the court of law.

JAKKA NAGESWARA RAO
ADVOCATE,
Cell: 9553333205

NOTICE

Delivery Mode: Registered
SECTION XII-A
IN THE SUPREME COURT OF INDIA CIVIL APPELLATE JURISDICTION
SPECIAL LEAVE PETITION (CIVIL) No. 25938 OF 2023
WITH PRAYER FOR INTERIM RELIEF
WITH
DOGIPARTHI VENKATA SATISH AND ANOTHER ....Petitioner(s)
VERSUS
PILLA DURGA PRASAD AND OTHERS. ...Respondent(s)

To,
1)PALADUGU SURENDRA, DIRECTOR, M/s. ASSOCIATED AUTO SERVICES(P) LTD., 6-22/11, FLAT No.9, ARJUN APARTMENTS, VISAKHAPATNAM, ANDHRA PRADESH.

PID: 33107/2024 FOR R[2] IN SLP(C) NO.25938/2023 (SEC XII-A)

WHEREAS the Petition for Special Leave to Appeal with prayer for interim relief above mentioned (copy enclosed) filed in the Registry by Ms. TATINI BASU, Advocate on behalf of the Petitioner(s) above named was listed for hearing before this Court on 28th November, 2023, when the Court was pleased to pass the following order:-
"Issue notice, returnable in four weeks. In addition, dasti service is permitted."

AND WHEREAS, the matter above-mentioned was listed before Ld. Registrar's Court on 07th February, 2024, When the following order was passed:-
"Ld. counsel for respondent no.1 prays for and is granted four weeks' time for filing counter affidavit.Application for substituted service in respect of respondent no.2 is allowed. Proof of publication be filed within four weeks of such publication.Ld. counsel for the petitioner is granted two weeks' time to take fresh steps and file fresh particulars in respect of unserved respondent nos.3 and 4. However, ld. counsel for the petitioner submits that she will be filing application for substituted service in respect of respondent nos. 3 and 4 as well. Be filed. If filed, process as per rules.

List again on 19.3.2024.

"NOW, THEREFORE, TAKE NOTICE that the above petition with prayer for interim relief will be posted for hearing before Ld. Registrar's Court on 19.03.2024 at 10.30 O'Clock and you may enter appearance before this Court either in person or through an advocate on record of this Court duly appointed by you in that behalf within 30 days from the date of service of notice. You may thereafter show cause to the Court on the day that may subsequently be specified as to why Special Leave Petition and interim relief as prayed be not granted and the resultant appeal be not allowed.

Take Further Notice that the prayer for interim relief after notice will also be listed before the Court in due course.

You may file your affidavit in opposition to the petition as provided under Rule 14(1) of Order XXI, S.C.R.2013 within 30 days from the date of receipt of notice or not later than 2 weeks before the date appointed for hearing, whichever be earlier, but shall do so only by setting out the grounds in opposition to the questions of law or grounds set out in the SLPs and may produce such pleadings and documents filed before the Court/Tribunal against whose order the SLP is filed and shall also set out the grounds for not granting interim order or for vacating interim order if already granted.

TAKE FURTHER NOTICE that if you fail to enter appearance as aforesaid, no further notice shall be given to you even after the grant of special leave for hearing of the resultant appeal and the matter above mentioned shall be disposed of in your absente.

Dated:09th February, 2024.

ASSISTANT REGISTRAR

Copy to:- 1. Ms. Tatini Basu (adv.) h.no. 251, Second Floor, Sector 15a, Noida 201301, Uttar Pradesh
2 M/s. Lawyer S Knit & Co (adv.) 20, Old Lawyers Chambers, Supreme Court of India, New Delhi-110001.

ASSISTANT REGISTRAR

Important Notice LEGAL AID

(1) Legal Services of an advocate is provided by the Supreme Court Legal Services Committee and the Supreme Court Middle Income Group Legal Aid Society to eligible litigants.

For further information, please contact the Secretary, Supreme Court Legal Services Committee or the Member Secretary, Supreme Court Middle Income Group Legal Aid Society, 107-108, Lawyers' Chambers, R.K. Jain Block Near Post Office, Supreme Court Compound, Tilak Marg, New Delhi-110001 (Tel Nos. 011-23116353,23116354 (Additional Building Complex) and 011-23381257 (Front Office))

MEDIATION

(2) The facility of amicable settlement of disputes by trained mediators in cases pending in the Supreme Court is now available in the Supreme Court.

For further information, please contact the Coordinator, Supreme Court Mediation Centre, 109, Lawyers' Chambers, R.K. Jain Block Near Post Office, Supreme Court Compound, Tilak Marg, New Delhi-110001 (Tel No. 011-23071432)

అక్రమ కట్టడాలకు హద్దే లేదా..!

నిర్మాణంలో ఎవరి వాటా ఎంత....?

విశాలాంధ్ర - పాడేరు: పాడేరు కేంద్రంగా ఉన్న పాడేరు పట్టణంలో గిరిజన చట్టాలను అమలు చేసి ఇక్కడి ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడంలో జిల్లా ఉన్నతాధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ క్రమంలో ఏజెన్సీలో గిరిజన హక్కులు, చట్టాలకు ముప్పు వాటిల్లే పరిస్థితులు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. అక్రమ కట్టడాలు వెలుగు చూస్తున్నా పటిష్టమైన చర్యల్లేకపోవడంతో ఒకరిని చూసి మరొకరు అదే దారిలో వెళ్తున్నారు. మూడు సంవత్సరాల నుంచి గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని వేలాది మంది గిరిజనులు ఆందోళనలు,బంద్‌లు, నిరసనలతో ఉవ్వెత్తున ఉద్యమాలు చేస్తున్నప్పటికీ అంతకు ముందు కంటే ఎక్కువగా గిరిజన ప్రాంతంలో భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని పట్టణంలోని గిరిజనులు ఆవేదన చెందుతున్నారు. 1/70, పీసా చట్టాలను అతిక్రమించి గిరిజనేతరులు నివాస భవనాలు, షాపుల నిర్మాణాలను యథేచ్ఛగా చేపడుతుంటే రెవెన్యూ శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు. గిరిజన చట్టాల అమలులో అధికారుల నిర్లక్ష్యం పలు సందర్భాల్లో ఇప్పటికే తేటతెల్లమైంది.గిరిజన ప్రాంతంలో భూ బదలాయింపు చట్టాన్ని ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. పాడేరు జిల్లా ఏర్పడడం నుంచి పాడేరులో రోజు రోజుకూ వెలుగు చూస్తున్న అక్రమ కట్టడాలు అధికారుల పర్యవేక్షణ లోపాలను బట్టబయలు చేస్తున్నాయి. అయితే ఏజెన్సీలో చట్టాలు మాత్రం అనేకం ఉన్నాయి అమలు చేసే అధికారులు మాత్రం శూన్యం. 1/70 చట్టాన్ని ధిక్కరించి గిరిజనేతరులు చేస్తున్న వ్యాపారాలు, షాపులు, భవనాల నిర్మాణాలపై అధికారులు వెంటనే స్పందించి అరికట్టాలని నిర్మాణ బాధ్యులపై శాఖపరమైన తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

భీమిలి ప్రఖ్యాతకు అనుగుణంగా అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర - భీమిలి: భీమిలి ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించి, పట్టణ అభివృద్ధికి శ్రీకారం చుట్టాలని భీమిలి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు జోనల్ కమీషనర్ శైలజా వల్లికి వినతి అందించారు. సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా జోనల్ కమీషనర్‌కి స్థానికంగా ఉండే పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భీమిలి జోన్ 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసివెళ్లి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ భీమిలి బీచ్ రోడ్డులో వెలసిన శ్రీ పోలమాంబ ఆలయం వద్ద, శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద, పురాతన శివాలయంలో, నేరెళ్లవలస కోలనీ జంక్షన్లో, గంటస్థంభం వద్ద ఉన్న మార్కెట్లో ఐ మాక్స్ లైట్లు వేయాలని కోరారు. లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ప్రాంతంలో ఉన్న రెండు సామాజిక భవనాలు శిధిలావస్థకు వచ్చాయని వాటిని మరమ్మతులు చేయించి అందుబాటులోకి తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మారోజు సంజీవకుమార్, కొక్కిరి అప్పన్న, కంచెర్ల కామేష్, జలగడుగుల మురళి, పిళ్ళా తాతారావు, సత్తరవు శివ, వాసుపల్లి వంశీ, పీరుపిల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ భవనానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: ఎట్టకేలకు గత కొన్నేళ్లుగా భవనం కోసం ఎదురు చూసిన పాత్రికేయుల కళ నెరవేరింది. రాజవొమ్మంగి మీడియా మిత్రులు గత కొన్నేళ్లుగా రాజకీయ నాయకుల వెంట తమకు సొంత భవనం కావాలంటూ తిరగ్గా చివరకు ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మి ఆదేశాల మేరకు స్థానిక ఎంపీపీఓ కార్యాలయం దగ్గరలో ప్రెస్ భవనం నిర్మాణం కొరకు ఎంపిపి గోము వెంకలక్ష్మి స్థలం కేటాయించారు. ఆదివారం ఉదయం ఎంపిపి గోము వెంకటలక్ష్మి భవనం నిర్మాణానికి స్థలంలో కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నిర్మాణం పూర్తి అయ్యేందుకు తమ పూర్తి సహాయ సహకారాలుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గొల్లపూడి రమణి, కొండపల్లి సర్పంచ్ కుంజమ్ జగన్నాధం, పాత్రికేయ మిత్రులు, వైసిపి నాయకుడు దాట్ల వెంకటేశ్వరాజు తదితరులు పాల్గొన్నారు.

గొప్ప మనసు చాటుకున్న పూర్వవిద్యార్థులు

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం పాఠశాలలో ఉన్నత చదువులు అభ్యసించిన 2000-01 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు వారి సొంత నిధులతో 20 సిలింగ్ ఫ్యానులను పాఠశాలకు అందజేశారు. సోమవారం ఆనందపురం ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయలను కలిసి ఫ్యానులు అందించడంతో పాటు పరుగు పందెం విభాగంలో జాతీయ స్థాయిలో గుజరాత్ వేదికగా జరగనున్న క్రీడా పోటీలకు వెళ్తున్న బి.శైలజాకు రూ.2 వేలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు రామకృష్ణ పట్నాయిక్, సత్యనారాయణ, ఖజీయా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

22న ఎలమంచిలి ఫ్లై ఓవర్ ప్రారంభం

విశాలాంధ్ర- ఎలమంచిలి/ఎలమంచిలి రూరల్: నియోజకవర్గంలో ప్రధాన సమస్యల పరిష్కారానికి తాను చేసిన కృషి ఫలించిందని ఎలమంచిలి ఎమ్మెల్యే ఉప్పలపాటి వెంకట రమణమూర్తి రాజు (కన్నబాబు) అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎలమంచిలి ప్రజలకు సుదీర్ఘ సమస్యగా నిలిచిన ఫ్లైఓవర్ బ్రిడ్జి త్వరలో అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. 13 ఏళ్ల క్రితం నిర్మాణం ప్రారంభమై పూర్తిస్థాయి పనులకు నోచుకోకుండా అసంపూర్తిగా ఉన్న ఈ నిర్మాణాన్ని ఇప్పటికే పూర్తి చేయించామని ఈనెల 22వ తేదీన ఈ కోక్కిరాపల్లి రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఎలమంచిలి పట్టణంలో రెండు కోట్ల 20 లక్షల నిధులతో రైల్వే రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. 85 లక్షల వ్యయంతో కొమ్మాయమ్మ గుండం చెరువు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి చైర్మన్ సుకుమారవర్మ, ఎలమంచిలి ఎంపీపీ బోదుపు గోవిందు, మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, ఆరెపు గుప్తా పాల్గొన్నారు.

16న బంద్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - కొమ్మాది: ఈ నెల 16న కార్మికులు, రైతులు చేస్తున్న పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బందును జయప్రదం చేయాలని కార్మికులు, ప్రజలకు సి ఐ టి యు, ఐద్వా మధురవాడ జోన్ కమిటీలు పిలుపునిచ్చాయి. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ముద్రించిన గోడ పత్రికను 5వ వార్డు కొమ్మాది సి ఐ టి యు కార్యాలయం వద్ద సోమవారం అవిష్కరించారు. ఈ సందర్భంగా సి ఐ టి యు నాయకులు అప్పలరాజు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాలు సామాన్య ప్రజలు, కార్మికులను కష్టాల గుండంలోకీ నెడుతుందని అన్నారు. సామాన్య ప్రజలు ధరల భారంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదే సందర్భంలో రైతులు పండించే పంటకు గిట్టు బాటు ధరలు కల్పించక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జోన్ అధ్యక్షులు డి కొండమ్మ, జీ కిరణ్, ఐద్వా నాయకులు బి భారతి, టీ కే శారద తదితరులు పాల్గొన్నారు.

వినతుల పరిష్కారంపై శ్రద్ధ చూపించండి



విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: వివిధ సమస్యలతో వచ్చే వారి వినతుల పరిష్కారానికి శ్రద్ధ చూపించాలని అధికారులను జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ జిల్లా ఆదేశించారు. జెకెసి అర్జీల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యమైన పరిష్కారం చూపాలని సూచించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం సోమవారం కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. సోమవారం జగనన్నకి చెబుదాం కార్యక్రమంలో 286 విజ్ఞప్తులు అందాయి. కార్యక్రమంలో డి.ఎల్.డి.ఓ పూర్ణిమా దేవి, డి.ఆర్.డి.ఎ., పిడి శోభారాణి, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏ.డి మాధవి, జీవీఎంసీ, పోలీస్, ఇతర శాఖలకు చెందిన జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

కాయిన్స్ ఫర్ కంట్రీ

విశాలాంధ్ర - సాగర్‌నగర్: చిన్న నాటి నుండి దాతృత్వం అలవర్చుకున్న సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులను ప్రముఖ సామాజికవేత్త రూరల్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ సేవా సంస్థ డైరెక్టర్ డా. ఊహ మహంతి అభినందించారు. చిన్న నాటి నుండి పిల్లలు దాతృత్వ భావన అలవర్చుకోవడం గొప్ప విషయమని డా. ఊహ మహంతి అన్నారు. రుషికొండ సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషల్ స్కూల్‌లో జరిగిన కాయిన్స్ ఫర్ కంట్రీ అనే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సాటి మనిషికి సహాయం చేయడం అనే సామాజిక బాధ్యతను తమ స్కూల్ విద్యార్థులకు నేర్పిస్తున్నామని స్కూల్ ప్రిన్సిపాల్ సునీత అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీనివాసరావు, స్కూల్ డైరెక్టర్ కార్తిక్ పాల్గొన్నారు.

నేడు ఉత్తరాంధ్ర జిల్లాల కాంగ్రెస్ సమావేశం

విశాలాంధ్ర - పెందుర్తి: ఉత్తరాంధ్ర జిల్లాల కాంగ్రెస్ ముఖ్య నాయకులు సమావేశం మంగళవారం జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్ లో జరుగుతుందని ఆ పార్టీ పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఆడారి రమేష్ నాయుడు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ షఫీ వల్లి, పార్టీ నాయకులు కొమ్మోజు లక్ష్మోజి తెలియజేశారు. సమావేశం ఏర్పాట్లను పరిశీలించిన వారు మీడియాతో మాట్లాడుతూ మధ్యాహ్నం రెండు గంటలకు స్థానిక ఇంద్రాణి కళ్యాణమండపంలో జరిగే సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్య ఠాగూర్, పిసిసి మాజీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, ఏఐసీసీ సభ్యులు కేవీపీ రామచంద్ర రావు, రాజ్యసభ సభ్యులు మాయప్పన్, ఏఐసీసీ సెక్రటరీ కొప్పుల రాజు, ఉత్తరాంధ్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్ రెడ్డి, అనకాపల్లి డిసిసి అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాసరావు, విశాఖ డిసిసి అధ్యక్షుడు గొంప గోవిందరాజు పాల్గొంటారని వెల్లడించారు. ఉత్తరాంధ్రకు చెందిన ఆరు జిల్లాల మండల అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులతో సమావేశమై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తారని వారు తెలియజేశారు.

సైకాలజీ విద్యార్థులకు అభినందన

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్రవిశ్వవిద్యాలయం సైకాలజీ విభాగం విద్యార్థులను వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి సోమవారం తన కార్యాలయంలో అభినందించారు. ఇటీవల జరిగిన 28వ అంతర్జాతీయ, 59వ జాతీయ ఇండియన్ అకాడమీ ఆఫ్ అప్లయిడ్ సైకాలజీ సదస్సుల్లో పాల్గొని, పలు అవార్డులను సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటి సదస్సుల్లో పాల్గొనడం వలన నూతన జ్ఞానాన్ని నిపుణుల నుంచి పొందడం సాధ్యపడుతుందన్నారు. కార్యక్రమంలో ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు, సైకాలజీ విభాగాధిపతి ఆచార్య ఎం.వి.ఆర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

బాల చెంచమ్మ తల్లి ఘటాల ఊరేగింపు

విశాలాంధ్ర - రావికమతం: మండలంలో గర్ణికం బాలా చెంచమ్మ తల్లి వార్షిక మహోత్సవం సందర్భంగా సోమవారం నిర్వహించిన ఊరేగింపు గ్రామస్థులను విశేషంగా ఆకట్టుకుంది. ఉత్తరాంధ్ర వాసులు ఆరాధ్య దైవం, అత్యంత నమ్మకం విశ్వాసం కలిగిన దేవత బాల చెంచమ్మ ఉత్సవం బుధవారం ఘనంగా నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా సోమవారం గ్రామానికి చెందిన మహిళలు ఘటాలతో అమ్మవారి ఆలయం వరకు భారీ ఊరేగింపుతో తరలి వెళ్లారు.

10 లీటర్ల సారాతో వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర - గొలుగొండ: గొలుగొండ మండలం జమ్మ దేవి పేట గ్రామంలో నాటుసారా అమ్ముతున్నారని ముందస్తుగా అందిన సమాచారం మేరకు కూడా సోంబాబు అనే వ్యక్తిని 10 లీటర్ల సారాతో అరెస్టు చేయడం జరిగిందని గొలుగొండ ఎస్సై కృష్ణారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టుబడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఎస్ఐ ఈ సందర్భంగా తెలిపారు.

సీఐఎస్ఎఫ్ విశాఖ యూనిట్ ఆధ్వర్యంలో రోజ్ గార్ మేళా

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖపట్నంలో నిర్వహించిన రోజ్ గార్ మేళాలో కేంద్ర స్కిల్ డెవలప్మెంట్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్, ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. విశాఖపట్నం పోర్టు అథారిటీ పరిధిలోని సీఐఎస్ఎఫ్ యూనిట్ ఆధ్వర్యంలో పోర్టు సాగర్ మాలా కన్వెన్షన్ సెంటర్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర సహాయ మంత్రి చేతుల మీదుగా ఉద్యోగాలు పొందిన 194 మంది అభ్యర్థులకు సోమవారం నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉపాధి పనుల్లో పారదర్శకత, రాజకీయ జోక్యానికి ఆస్కారం లేకుండా చేయడం, సిఫార్సుల నుంచి విముక్తి కల్పించడం నరేంద్ర మోదీ ప్రధాని అయిన తర్వాతే సాధించామని వెల్లడించారు. ఇప్పటి వరకూ నిర్వహించిన రోజ్ గార్ మేళా లో ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్‌గా దాదాపు 1 లక్ష మందికి నియామక పత్రాలను అందజేశారని కేంద్ర సహాయమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎంపి జీవీఎల్ నరసింహారావు, సీఐఎస్ఎఫ్ డీఐజి మాటేటి నందన్, సీఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ ప్రణీత్ చంద్ర, సీఐఎస్ఎఫ్ కమాండెంట్ సతీష్ కుమార్ బాజ్ పాయ్, విశాఖపట్నం పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కొండపోడు భూములకు పట్టాలిప్పించండి

విశాలాంధ్ర - రంపచోడవరం: ఏజెన్సీలో కొండపోడు సాగుచేస్తున్న గిరిజనులకు పట్టాలిప్పించాలని అధిక శాతం గిరిజనులు గ్రీవెన్స్‌లో దరఖాస్తులు చేసుకున్నారని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గానోరే పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో స్పందన కార్యక్రమం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గానోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్, ఏపీవో జనరల్ సిహెచ్.శ్రీనివాసరావులు కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించారు. 52 దరఖాస్తులు రావడం జరిగిందని అదే విధంగా భూములకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు ఎక్కువ రావడం జరిగిందని ఆయన తెలిపారు. అడ్డతీగల మండలంలోని పరిమితడక గ్రామంలోని సుమారు 150 గిరిజనులు అడవి హక్కుల చట్టం ద్వారా కొండపోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని నాగులపల్లి అర్జునుడు కుశలం కస్తూరి వీర రాజు దరఖాస్తు సమర్పించారు. అడ్డతీగల మండలంలోని పనుకురాతిపాలెం నుండి పైడి పుట్ట గ్రామం వరకు నాలుగు కిలోమీటర్ల మెటల్ రోడ్డు కొంతమేర పనులు చేసి మధ్యలో పనులు ఆపివేయడం జరిగిందని వెంటనే పనులు ప్రారంభించి రోడ్డు పూర్తి చేయాలని తదితర ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శాస్త్రి, సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అబుసలాం, డి యం హెచ్ ఓ జి.ప్రకాశం, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, ఎపిడి తెలుగు ఎ.శ్రీనివాస రావు, డీఈవో మల్లేశ్వరరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి లక్ష్యాల దిశగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆలోచనలకు అనుగుణంగా ప్రతి పౌరుడూ, అధికారీ, ప్రజాప్రతినిధి, స్వచ్ఛంద సేవకులు అభివృద్ధి లక్ష్యాల దిశగా వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగస్వామ్యం కావాలని, అభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని ఆర్థిక వ్యవహారాల శాఖ జాయింట్ సెక్రటరీ సోల్మన్ ఆరోక్య రాజ్ పిలుపునిచ్చారు. విశాఖ వేదికగా సోమవారం ఆయన జివిఎంసి పరిధిలో జోన్-5 నందు 61వ వార్డులో మల్కాపురం నందు మరిడిమాంబ కళ్యాణ మండపంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రను లాంఛనంగా ప్రారంభించారు. 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన తప్పక నిలుస్తుందని, ప్రపంచంలో 5వ ఆర్థిక వ్యవస్థగా వున్న మన భారత దేశం రాబోయే కాలంలో 3వ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందుతుందన్నారు. రెండు కోట్ల మంది మహిళలకు లక్షాధికారులను చేయడమే సంకల్ప యాత్ర ధ్యేయమన్నారు. బిజెపి స్టేట్ సెక్రటరీ సురేంద్ర మోహన్ మాట్లాడుతూ వికసించిన భారత్ దేశం కోసం అభివృద్ధి దిశగా సంకల్పం తీసుకోవాలని, ఇప్పటికే 11 కోట్ల మందికి ఉజ్వల పథకం క్రింద 7 వేల రూపాయల విలువ చేసే ఉచిత గ్యాస్ కనెక్షన్ అందించామన్నారు.

కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమీషనర్ ఎస్ఎస్ వర్మ, జోనల్ కమీషనర్ ఆర్.జి.వి.క్రిష్ణ, విశాఖపట్నం డిస్ట్రిక్ట్ మలేరియా అండ్ హెల్త్ ఆఫీసర్ డి.జగదీశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

పేద ముస్లిం జంటకు ఉచిత వివాహం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఆర్థికంగా వెనుకబడిన ముస్లిం కుటుంబాలకు రాజకీయాలకు అతీతంగా ముస్లిం వెల్ఫేర్ సొసైటీ బాసటగా నిలుస్తుందని కమిటీ గౌరవ అధ్యక్షుడు అబ్దుల్ మునీర్, అధ్యక్షుడు హైదారాలి సింకా, ఐహెచ్ ఫారుఖి, మహ్మద్ నజీర్ అన్నారు. ఈ సందర్భంగా న్యూ కాలనీ సింకా గ్రాండ్స్ లో మునగపాకకు చెందిన ఓ నిరుపేద ముస్లిం వధువుకు సోమవారం సొసైటీ తరపున అత్యంత ఘనంగా (నిఖా) వివాహన్ని జరిపించారు. గాజువాక గౌసియా మసీదు ఇమామ్ అతహుర్ రెహమాన్ ఖాజీగా వ్యవహరించి నిఖా (వివాహం) జరిపారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో వారు మాట్లాడుతూ తమ సొసైటీ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు నిరుపేద ముస్లింలకు అండగా నిలుస్తున్నామన్నారు. ముస్లిం సంక్షేమనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని పథకాలు ప్రకటించిన అమలుకు నోచుకోవడం లేదని వాపోయారు. తమకు తాము అండగా నిలుసస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ఈ సమావేశంలో చిన రెహ్మాన్, ఉపాధ్యక్షులు హాజీ మీర్ అబ్బాస్ హుసేన్, కార్యదర్శి హాజీ సయ్యద్ అమిర్ ఖాన్, కోశాధికారి అహ్మద్ వల్లీ, హబీబ్, రహ్మతుల్లా, షరీఫ్, లుక్మాన్,అస్గర్ అలీ,జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ కెవి బాబా, ఎపి షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ సబీర బేగం, కో ఆప్షన్ మెంబర్ ఎండి షరీఫ్, సీరత్ కమిటీ అధ్యక్షులు లతీఫ్, అబ్దుల్ మునీర్ ముషాద్ పాల్గొన్నారు.

ప్రజా మరుగుదొడ్లు కాదు, ఇది ప్రజా రహదారే....!

- పబ్లిక్ డ్రైనేజ్‌లను కప్పేస్తున్న బడా వ్యాపారులు

విశాలాంధ్ర - చోడవరం: అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలో పబ్లిక్ డ్రైనేజ్‌లను కొందరు బడా వ్యాపారులు పబ్లిక్‌గా కప్పేస్తూ, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పట్టించుకునే నాథుడే కరువయ్యాడు అని చోడవరం మేజర్ పంచాయతీ 10వ వార్డు నెంబర్ (సి.పి.ఐ) నేమాల దనలక్ష్మి ఆరోపిస్తున్నారు. సి.పి.ఐ. మండల కార్యదర్శి నెమాల హరి, అనుబంధ ప్రజా సంఘాలతో కలిసి సోమవారం స్థానిక బానయ్య కోనేరు నుంచి ఇందిరా పార్కుకు వెళ్లే రహదారికి ఆనుకుని ఉన్న కాలువలను, పబ్లిక్ డ్రైనేజ్‌లను వారు పరిశీలించారు. అనంతరం వారు మీడి యాతో మాట్లాడుతూ చోడవరంలో పబ్లిక్ డ్రైనేజీలు అధ్వానంగా మారాయని కొందరు బడా వ్యాపారుల కళ్ళు పడి వాటిని కప్పేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. సాధారణంగానే కాలువలు శుభ్రం లేక చెత్త, మురుగు, కంపుతో నిత్యం నిండి ఉంటున్నాయిని తెలిపారు. పంచాయితీ పారిశుద్ధ్య విభాగం పబ్లిక్ కాలు వలను, డ్రైనేజీలను శుభ్రం చేయడం మానేసా రని, చాలా మంది బడా వ్యాపారులు కాలు వలను, డ్రైనేజీలను తమ స్వలాభం కోసం ఉపయోగించు కుంటూ, ప్రజలను పంచాయితీ సిబ్బందిని పలు ఇబ్బందులకు గురి చేస్తున్నార న్నారు. స్థానిక అడపా స్వీట్ షాపు యాజ మాన్యం తమ యొక్క స్వీట్ షాపు మురుగు నీటి కాల్వలను పబ్లిక్ డ్రైనేజీలోకి రాత్రికి రాత్రే తరలించి, స్థానిక రహదారి కాలువలకు కనెక్షన్లు ఇవ్వడంతో పబ్లిక్ కాలువలో ఉన్న నీరుకు చెత్త తోడై విపరీతంగా కంపు కొడుతుండడంతో ఆ ప్రాంతంలో నివసించే ప్రజలు, రహదారి గుండా ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు మెంబరు ధనలక్ష్మి, హరి, చుక్క వెంకట రమణ, సి.పి.ఐ. అనుబంధ సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

అధునాతన స్టైల్‌తోమెన్ ఆఫ్ ప్లాటినమ్ 2024 లుక్‌బుక్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ప్లాటినమ్ జ్యువెలరీ ఆకర్షణ, అధునాతనతకు గుర్తుగా 2024 పురుషుల ఆభరణాల ట్రెండ్‌తో మిళితమై, తక్షణమే ప్రత్యేకంగా నిలపటం మాత్రమే లక్ష్యంగా మెన్ ఆఫ్ ప్లాటినం నూతన ఆభరణాల శ్రేణి విడుదల చేసినట్టు పి జి ఐ ఇండియా బిజినెస్ డైరెక్టర్ పల్లవి శర్మ చెప్పారు. మెన్ ఆఫ్ ప్లాటినం నుంచి వచ్చిన తాజా కలెక్షన్ పురుషుల ఆభరణాలలో ప్రపంచ పోకడల నుంచి ప్రేరణ పొందిన నెక్‌వేర్, రిస్ట్‌వేర్ ఉంగరంలలో వివిధ రకాల ఆభరణాలను అందిస్తుంది. 95 శాతం స్వచ్ఛమైన, అరుదైన ప్లాటినం నుంచి ఈ ఆభరణాలు రూపొందించబడినవి.

చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - చీడికాడ: చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో అన్నివర్గాల భవిష్యత్తు బాగుంటుందని మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పివిజీ కుమార్‌లు అన్నారు. మండలంలోని పెదగోగడ, చెట్టుపల్లి, చుక్కపల్లి, అర్జునగిరి, చిడిపల్లి, తురువోలు గ్రామాలలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పథకాలను కూడా తామే ఇచ్చినట్లు జగన్మోహన్ రెడ్డి చెప్పుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పోతల చిన్నంనాయుడు, బొబ్బిది తాతారావు, కొల్లి సూరినాయుడు, పాతాళం ఎర్రినాయుడు తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - పాడేరు: రెండు కిడ్నీలు పాడై ప్రాణాపాయ స్థితిలో ఉన్న సుమన్‌కు 15,115 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. పెదబయలు మండలం వంచుర్బ గ్రామానికి చెందిన జిఎస్‌యు జేఏసీ లీడర్ బూడిదే సుమన్ రెండు కిడ్నీలు పాడై ప్రాణాపాయ స్థితిలో ఉండటం వల్ల వందేమాతరం శ్రీనన్న టీమ్ బూడిదే సుమన్‌కి వైద్య సేవల నిమిత్తం ప్రజల నుండి సహాయం కోరటం జరిగింది. దీనిలో భాగంగా పాడేరులోని మోదమాంభ పాఠశాల విద్యార్థులు 15,115/-రూపాయలు సహాయం చేశారు. ఈ సేవా కార్యక్రమంలో వందేమాతరం శ్రీనువాస్, మోదమాంబ పాఠశాల ప్రిన్సిపాల్ నాగమణి విద్యార్థులు, లాయర్ ప్రసాద్, సుధా, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ విద్యా గణపతి సేవలో కార్పొరేటర్ ముమ్మన

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 95వ వార్డు కృష్ణరాయపురంలో గల శ్రీ విద్యా గణపతి స్వామి దేవాలయం ఎనిమిదవ వార్షికోత్సవ వేడుకలు సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముమ్మన దేముడు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధనను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంగటి సూరిబాబు, ఉమా మహేష్, కంచిబోయిన సంతోష్, బొడ్డు దేముడుబాబు, మీసాల చాణక్య, అయిత రాజు, సత్యనారాయణ, డి.శ్రీనివాస్, సీతారాం, పెంటయ్య, శ్రీనివాస్, నాయుడు, దిలీప్, వేపాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నేత కుటుంబాన్ని పరామర్శించిన యదిరాజుల

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 94వ వార్డు అప్పల నరసింహ కాలనీకి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు కంచిపాటి జగదీష్ కుటుంబాన్ని ఆ పార్టీ నగర అధికార ప్రతినిధి, నాయుడు తోట హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు యతిరాజుల నాగేశ్వరరావు సోమవారం ఉదయం పరామర్శించారు. జగదీష్ నానమ్మ అచ్చయ్యమ్మ ఇటీవల మరణించడంతో సోమవారం శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించారు. వైసిపి నాయకులు కార్యకర్తలతో కలిసి జగదీష్ ఇంటికి వెళ్లిన నాగేశ్వరరావు, అచ్చియమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మల్లునాయుడుపాలెంలో పల్లె పల్లెకి బీజేపీ

విశాలాంధ్ర - పెందుర్తి: సబ్బవరం మండలం మల్లు నాయుడుపాలెం, మొగులు పురం గ్రామాలలో పల్లె పల్లెకి బీజేపీ...ఇంటింటికి కమలం కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి పిలుపుమేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు ద్వారపూడి పరమేశ్వరరావు సూచనలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గం బిజెపి కన్వీనర్ గోర్లె రామునాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని కేంద్ర ప్రభుత్వ పథకాలు, బిజెపి విధానాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం కో కన్వీనర్, పెందుర్తి నియోజకవర్గ విస్తారక్ అప్పారావు, బూత్ అధ్యక్షులు, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైసీపీలో చేరికలు

విశాలాంధ్ర - చింతపల్లి: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన తెదేపా, కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన సుమారు 150 కుటుంబాలు వైసీపీలో చేరినట్లు ఆ పార్టీ పాడేరు నియోజకవర్గ సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వర రాజు సోమవారం తెలిపారు. చింతపల్లి పంచాయితీ అంతర్ల, పెంటపాడు, చుంచుం పూడి తదితర గ్రామాల నుండి పలు పార్టీలలో గతంలో ప్రజాప్రతినిధులుగా పనిచేసిన వారితోపాటు నాయకులు, కార్యకర్తలు ఆయా కుటుంబ సభ్యులు ఆదివారం వైసీపీలో చేరారని వారందరినీ స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్యల సమక్షంలో పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందని విశ్వేశ్వర రాజు చెప్పారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ భార్య కవడం లక్ష్మి, బిజెపి గిరిజన మోర్చ అధ్యక్షులు కవడం సోమరాజు, బిజెపి మండలం యువ మోర్చ అధ్యక్షులు కవడం శివ సంతోష్, కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు తూబరి లోకేశ్వరి, తూబరి చెల్లియమ్మ, టీడీపీ మాజీ సర్పంచ్ కోరాబు లింగన్న పడాల్, వార్డు సభ్యులు నేగెల కుమారి,బి బికాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు కవడం లింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక మార్పునకు మీడియా కీలక పాత్ర వహించాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: మీడియా సంస్థలు సామాజిక మార్పు తీసుకొచ్చేందుకు బాధ్యతా యుతమైన పాత్ర పోషించాలని యూపీఎస్సీ మాజీ సభ్యుడు, కె.యస్.చలం అన్నారు. నగరంలోని దాబా గార్డెన్స్‌లో గల అల్లూరి విజ్ఞాన కేంద్రంలో అంతర్జాతీయ దళిత మీడియా డే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అంబేద్కర్ స్థాపించిన మూక్ నాయక్ పత్రిక స్థాపన దినాన్ని ఇంటర్నేషనల్ దళిత జర్నలిస్టుల నెట్వర్క్ (ఐడిజెఎన్) అంతర్జాతీయ దళిత మీడియా డే ప్రకటించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జరిగిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి అతిథులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భగా ప్రొఫెసర్ చలం మాట్లాడుతూ బానిసకు నీవు బానిసవని చెబితే వారి బానిస సంకెళ్ళను వారే తెంచుకుంటారని అంబేద్కర్ బోధించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సమాజం అనేక కులాలుగా, మతాలుగా చీలిపోయిందని అణగారిన వర్గాల హక్కులపై దాడి జరుగుతున్న నేపథ్యంలో వారికి తోడుగా నిలబడాల్సిన బాధ్యత మీడియాపై ఉందన్నారు. భారత రాజ్యాంగంలో భావ ప్రకటన స్వేచ్ఛలో మీడియా భాగం చేసి అత్యంత ఉన్నతమైన స్థానాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చారన్నారు. కానీ ఆచరణలో దానికి విరుద్ధంగా జరుగుతుందని పేర్కొన్నారు. సేవారంగంగా ఉండాల్సిన మీడియా వ్యాపార రంగంగా మారిపోయిందని దేశంలో 10 లక్షల కోట్ల వ్యాపారం తన చుట్టూ సాగుతుందన్నారు. గీతం యూనివర్సిటీ ప్రొఫెసర్ సి. ప్రజ్ఞ మాట్లాడుతూ పత్రికలు లేని ఉద్యమం లెక్కలులేని పక్ష లాంటిదని భావించి అంబేద్కర్, ఫూలే పెరియార్ లాంటి వారు అనేక పత్రికలను ఆనాడే నడిపారన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన టీ.నానాజీ (నాని) మాట్లాడుతూ ఐడిజేఎన్ మూక్ నాయక్ పత్రిక స్థాపక దినాన్ని ఐటిజేఎన్ అంతర్జాతీయ దళిత మీడియా డే ప్రకటించి ప్రపంచ వ్యాప్తంగా దళిత బహుజనుల హక్కులను వాటికి మీడియా అండగా నిలబడాల్సిన కర్తవ్యాన్ని ప్రచారం చేయను ందన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు వి.సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు స్థలాలు నిమిత్తం విడుదల చేసిన జీవో నెంబర్ 535ను సవరించి 60:40 నిష్పత్తిలో ఉన్న ధర బదులుగా ఉచితంగానో లేదా

నామ మాత్రపు ధరకు జర్నలిస్టులకు స్థలాలు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా అతిథులను సత్కరించి అంబేద్కర్ చిత్రపటం కలిగిన మెమెంటో వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షుడు బొడ్డు కళ్యాణ రావు, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జే.వి. ప్రభాకర్, భీమ్ సేన వార్ ప్రధాన కార్యదర్శి వి. రాజేంద్రప్రసాద్, దళిత హక్కుల సమాఖ్య అధ్యక్షుడు కొత్తపల్లి వెంకటరమణ, భీమ్ సేన ప్రధాన కార్యదర్శి ఎం. రవి సిద్ధార్థ, సీనియర్ జర్నలిస్టు, సినీ నటుడు , జర్నలిస్ట్ కారెం వినయ్ ప్రకాష్ తదితరులు ప్రసంగించారు. ఐడిజెఎన్ ప్రతినిధులు కె .చంద్రమోహన్, యు.వి. రావు. కోన ప్రకాష్, వై. బాలకృష్ణ, రాజీవ్ గాంధీ, కిరణ్, జార్జి, ఆంజనేయులు, ఎం.డి. రాజు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ గ్రావెల్ తవ్వకాలపై టీడీపీ ఆందోళన

విశాలాంధ్ర - పరవాడ: పారిశ్రామిక భూములను గనుల తవ్వకాలకు ప్రోత్సహిస్తున్న ఎపిఐఐసి జోనల్ మేనేజర్‌పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన అనకాపల్లి జిల్లా కలెక్టర్, పోలీసు సూపరింటెండెంట్‌లకు తెలుగుదేశం పార్టీ తరుపున ఫిర్యాదు చేయనున్నట్టు చెప్పారు. పరవాడ పంచాయతీ పరిధిలో సబ్ స్టేషన్ నిర్మాణం కోసం అంటూ అక్రమ గ్రావెల్ తవ్వకాలకు జోనల్ మేనేజర్ తెరలేపారన్నారు. కాంట్రాక్టర్లు, గ్రావెల్ మాఫియాతో కుమ్మక్కైన జోనల్ మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రావెల్ అక్రమ తరలింపుకు వినియోగించిన హెవీ లారీలపై 'ఆన్ గవర్నమెంట్ డ్యూటీ' అనే బోర్డు పెట్టి గ్రావెల్ తరలించడాన్ని చూస్తే ఎపిఐఐసి జోనల్ మేనేజర్ భాగోతం బహిర్గతమవుందన్నారు. ప్రభుత్వం ఎక్కడైనా లారీలను అద్దెకు తీసుకుంటుందా అని ప్రశ్నించారు. కేవలం ప్రభుత్వం పేరుతో అక్రమ గ్రావెల్ తవ్వకాలకు తెర లేపిన జోనల్ మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలని బండారు డిమాండ్ చేశారు. పరవాడ సర్వేనెంబర్ 11లో ఎటువంటి అనుమతులు లేకుండా గ్రావెల్ తవ్వకాలు సాగుతున్నాయని పోలీసు కంట్రోల్ రూంకు ఫిర్యాదు చేయడంతో పరవాడ పోలీసులు హుటాహుటిన వెళ్లి అనుమతులు పరిశీలించారు. అయితే ఎటువంటి అనుమతులు లేకపోవడంతో అనకాపల్లి మైన్స్అండ్ జియాలజీ విభాగానికి

అప్పగించారు. అక్రమ గ్రావెల్ తవ్వకాలు జరిగిన స్థలాన్ని మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి పార్టీ నాయకులతో కలిసి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక మౌలిక సదుపాయాలు కల్పనా సంస్థ ఎపిఐఐసి ఇప్పుడు మైనర్ మినరల్ వ్యాపారం సాగిస్తుందని ఆరోపించారు. జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీ, పరవాడ ఐడిఎ పరిసర భూములు గ్రీన్‌బెల్ట్, బఫర్ జోన్‌లుగా ప్రకటించారన్నారు. అయితే ఎపిఐఐసి పర్యావరణ పరిరక్షణ కోసం గ్రీన్‌బెల్ట్ ప్రోత్సహించాల్సిన భూములను జోనల్ మేనేజర్ గనుల తవ్వకాలకు అనుమతులిస్తూ పర్యావరణ విఘాతానికి పాల్పడుతున్నారన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో 79 వార్డు కార్పొరేటర్ రౌత్ శ్రీనివాస్, నాయకులు వియ్యపు చిన్నా, గొర్లి కనకారావు, మేడిశెట్టి బాలాజీ నాయుడు, రొంగలి గోపాలకృష్ణ, పైలచినకన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులలో మాతృభాష పట్ల ఆసక్తిని పెంపొందించాలి

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభంలో సుపథ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గోస్తనీ విద్యాపీఠ్ హైస్కూల్‌లో నిర్వహించిన సుపథ ప్రతిభ పరీక్షలులో 17 పాఠశాలలకు చెందిన 452 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు యూవీఎన్ రాజు మాట్లాడుతూ సుపథ సేవా సంస్థ ద్వారా గత 20 ఏళ్లుగా విద్యార్థులలో మాతృభాష పట్ల ఆసక్తి కలిగించడంతో పాటు సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణ, మానవతా విలువలను పెంపొందించడానికి ఈ ప్రతిభా పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఎంపీపీ కె.రాంబాబు మాట్లాడుతూ మాతృభాషపై విద్యార్థులకు ప్రావీణ్యం తగ్గిపోతున్న దశలో సుపథ ప్రతిభా పరీక్షల ద్వారా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. అనంతరం పద్య పఠనం, శ్లోక పఠనం, తెలుగు నేర్చుకుందాం, గేయాలు, రామాయణం క్విజ్ తదితర పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అసిస్టెంట్ లేబర్ కమిషనర్ గాదు ఎల్లాజీ రావు, ఎంపీటీసీ కంటుబోతు లక్ష్మీ, స్థానిక నాయకులు పద్దు, సత్యనారాయణ తదితరులు పాల్గొని బహుమతి ప్రధానం చేశారు. యు.వి.ఎ.ఎన్ రాజు మాస్టారి గారి నేతృత్వంలో ఎ.వి.ఆర్.శర్మ, ఎ. దేముడు, టి.ఎర్రయ్య, కె.శ్రీను, ఎన్.రాము పాల్గొన్నారు.

సంక్షేమం ఎరుగని బాలికల సంక్షేమ వసతి గృహం కథనానికి స్పందన

విశాలాంధ్ర - చింతపల్లి: సంక్షేమం ఎరుగని బాలికల సంక్షేమ వసతి గృహం కథనానికి స్పందన వచ్చింది. స్పందించిన జడ్పిటిసి సభ్యులు పోతురాజు బాలయ్య మాట్లాడుతూ స్థానిక వెనుకబడిన తరగతుల ఆశ్రమ వసతి గృహంలో విద్యార్థినులు కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నది వాస్తవమని, వసతి గృహం నిర్వాహకురాలు, వసతిగృహ సిబ్బంది వసతి గృహ సమస్యలపై దృష్టి సారించకపోవడం వల్లనే ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. వసతి గృహ నిర్వాహకురాలు సీలేరు ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహిస్తూ.కింది స్థాయి సిబ్బందికి బాధ్యతలు అప్పజెప్పి ఆమె మాత్రం మొక్కుబడిగా వారానికో, నెలకో వచ్చి వెళుతుండడం, క్రింది స్థాయి సిబ్బంది ఆడింది ఆట పాడింది పాటగా ఉండడం వలన విద్యార్థులు సమస్యలు ఎదురుకొంటున్నారని, సమస్యలు ఉన్నా వాటిని ప్రజాప్రతినిధుల దృష్టికి గాని, అధికారులు దృష్టికి గానీ తీసుకురావలసిన వసతి గృహ నిర్వాహకులు స్థానికంగా లేకపోవడం వల్లనే సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని, ఇప్పటికైనా స్థానికంగా ఉండే వారిని వసతి గృహ నిర్వాహకురాలిగా బాధ్యతలు అప్పగించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చుట్టు పక్కల తన దృష్టికి తీసుకువస్తే స్పందించి నాడు ఆ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేయడం జరిగిందన్నారు. నాటి నుంచి మరల ఏనాడు వసతిగృహ సమస్యలు తమ దృష్టికి తీసుకు రాలేదన్నారు. తహశీల్దార్ తో మాట్లాడి వసతి గృహ నిర్మాణం కోసం 80 సెంట్ల ప్రభుత్వ భూమిని కేటాయించడం జరిగిందని, రేపు జరుగబోయే జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో వసతి గృహ సమస్యలపై చర్చించి వసతి గృహ నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.ముఖ్యంగా స్థానికంగా ఉండే వారినే వసతిగృహ నిర్వాహకులుగా నియమించాలని, లేనిపక్షంలో విద్యార్థులు నష్ట పోయే ప్రమాదం లేకపోలేదన్నారు. ఏది ఏమైనా స్థానికంగా ఉండేవారికి వసతి గృహ బాధ్యతలు అప్పజెప్పెలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

యుఎస్ఎఫ్ డీఏ పొందిన అపర్ణ ఫార్మాస్యూటికల్స్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియెంట్స్, అడ్వాన్స్‌డ్ డ్రగ్ ఇంటర్మీడియట్స్ తయారీలో అగ్రగామిగా ఉన్న అపర్ణ ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా పైడి భీమవరం వద్ద నున్న తమ తయారీ కేంద్రం యునైటెడ్ స్టేట్స్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ వీ ఏ ఐ క్లాసిఫికేషన్ అందుకున్నట్లు వెల్లడించింది. ఈ కేంద్రాన్ని యు ఎస్ ఎఫ్ డి ఏ సెప్టెంబర్ 2023 నెలలో ఆడిట్ చేసింది. నాణ్యత ప్రపంచ నియంత్రణ అవసరాలకు అనుగుణంగా కార్యకలాపాలను నిర్వహించటం లో అపర్ణ యొక్క తిరుగులేని నిబద్ధతను ఈ విజయం నొక్కి చెబుతుంది. అపర్ణ ఫార్మాస్యూటికల్స్ మేనేజింగ్ డైరెక్టర్ రాకేష్ రెడ్డి మాట్లాడుతూ : "ఈ క్లియరెన్స్, మా బృందం యొక్క అవిశ్రాంత ప్రయత్నాలకు నిదర్శనం. మా కేంద్రం యొక్క కంప్లియెన్స్ ప్రయాణం ఖచ్చితమైనది. యూ ఎస్ ఎఫ్ డీ ఏ ఆమోద ముద్రను అందుకున్నందుకు మేము సంతోషిస్తున్నామన్నారు. అత్యున్నత నాణ్యత ఫార్మాస్యూటికల్ ఏపీఐ ఇంటర్మీడియట్‌లను అందించడం ద్వారా గ్లోబల్ హెల్త్‌కేర్‌కు సహకరించనున్నామని అన్నారు.

చాక్లెట్లు అతిగా తింటే నష్టం...మితం అయితే లాభం

విశాలాంధ్ర - మధురవాడ : చాక్లెట్లు అతిగా తింటే నష్టం,మితం ఐతే లాభ మని 5వ,వార్డు మాజీ కార్పోరేటర్,ఆ వార్డు వైకాపా అధ్యక్షులు పోతిన హనుమంతరావు తెలిపారు. మేండలీజ్ ఇంటర్నేషనల్ వారి ఆర్థిక సాయంతో ఆర్.ఓ.ప్లాంట్ ప్రారంభం ప్రపంచ చాక్లెట్ దినోత్సవం సందర్భంగా సోమవారం జీవీఎంసీ జోన్ 2 పరిధి 5వ వార్డు మారికవలస లో ఉన్న మండల ప్రైమరీ పాటశాలలో మేండలీజ్ ఇంటర్నేషనల్ వారు ఏర్పాటుచేసిన చారిటీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎం.ఈ.ఓ సిహెచ్ రవీంద్రబాబు, 5వ వార్డు మాజీ కార్పొరేటర్, వార్డు అధ్యక్షులు పోతిన హనుమంతరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా హనుమంత రావు మాట్లాడుతూ చాక్లెట్ తినడం వలన కలిగే లాభాలు కోసం వివరించారు.

అనంతరం మేండలీజ్ ఇంటర్నేషనల్ వారు సమర్పించిన ఆర్.ఓ ప్లాంట్ ను ప్రారంభించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ టి.చైతన్య, ప్రధానోపాధ్యాయులు ఎస్ బి విజయకుమార్,అన్షైన్ ఏజెంట్ ఎస్.రమేష్,వైసిపి నేత పోతిన సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ నిర్ణయమే శిరోధార్యం

విశాలాంధ్ర - రంపచోడవరం: రంపచోడవరం నియోజకవర్గం టిడిపి పార్టీ టికెట్ విషయంలో పార్టీ నిర్ణయమే శిరోధార్యమని టిడిపి పార్టీ రాష్ట్ర బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ జె,సత్య నగేష్, రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి గోళ్ళ చంటిబాబు, రాష్ట్ర రైతు కార్యదర్శి మాగాపు బాబూరావు, దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజమణి తదితరులు పేర్కొన్నారు. సోమవారం దేవీపట్నం మండలం ఇందుకూరు పేటలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ పార్టీలో ఇటువల చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు టిక్కెట్లు విషయంలో పార్టీలో కొంతమంది చేస్తున్న తప్పుడు ప్రచారాలను

ఖండించారు. నియోజకవర్గం లో టిడిపి పార్టీలో ఇంతవరకు పార్టీ ఇంచార్జ్ గా వంతల రాజేశ్వరి పై కొంతమంది రాజకీయ ప్రశయోజనాలు ఆశించి చేస్తున్న అసత్య ఆరోపణలు సత్యదూరమని పేర్కొన్నారు.

పేద విద్యార్థులకు సమిద సంస్థ చేయూత

విశాలాంధ్ర - అనంతగిరి: అనంతగిరి స్థానిక సమిధ సంస్థ ఆధ్వర్యంలో లక్ష్మీపురం, మర్ధగుడ, ముల్యగుడ, పింపులవలస, ముప్పంవలస గ్రామాలలో గల ప్రాథమిక పాఠశాల లో 410 మంది విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయుల చేతుల మీదుగా సమిదా సంస్థ అధ్యక్షులు పడాల అరుణ కార్యదర్శి డి.వీరభద్రరావు ఉచితంగా నోటు పుస్తకాలు, పెన్నులు పౌష్టికాహారం పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు సీజనల్ వ్యాధులకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సమీద సంస్థ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దీసరి బుద్దురాజు, సమిద సిబ్బంది సింహాద్రి, అప్పలరాజు, కృష్ణ, దేముడమ్మ పాల్గొన్నారు.

హైకోర్టు ఆదేశాలు పాటించని లేబర్ ఆఫీసర్లు

విశాలాంధ్ర - పాయకరావుపేట: హైకోర్టు ఆదేశాలు పాటించని జిల్లా లేబర్ ఆఫీసర్లపై హైకోర్టులో దిక్కరణ కేసు దాఖలు చేసినట్లు ప్రముఖ న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ తెలిపారు. స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ పాల్మాన్ పేట పంచాయితీ, రాజయ్యపేట గ్రామంలోని ఎన్ ఎస్ ఆర్ హేచరీస్ ఆక్వా కంపెనీలో పనిచేసిన నాగళ్ళ రమణను ఎం.డి. ఎన్. శ్రీనివాస్ తొలగించారని, 2014లో కంపెనీలో వాటర్ సెక్షన్ విభాగంలో కార్మికుడిగా పనిచేసిన రమణని 2017లో ఎటువంటి జీత భత్యాలు చెల్లించకుండా రోడ్డు మీదకు నెట్టారన్నారు. కార్మిక చట్టం ప్రకారం తనకు న్యాయం చెయ్యాలని నర్సీపట్నం అసిస్టెంట్ లేబర్ కమీషనర్, విశాఖపట్నం డిప్యూటీ కమీషనర్, విశాఖ జోనల్ కమీషనర్లకు ధరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఈ దరఖాస్తు పై లేబర్ అధికారులు విచారణ చేసి నాగళ్ళ రమణకు అనుకూలంగా ఆర్డర్ ఇచ్చారని తెలిపారు. ఎన్ ఎస్ ఆర్ ఆక్వా కంపెనీ వారికి జీత భత్యాలు చెల్లించాలని లేబర్ ఆఫిసర్లు నోటీసు ఇచ్చినా స్పందించలేదని తెలిపారు. ఈ విషయమై

కార్మికుడు తనకు న్యాయం చెయ్యాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. హైకోర్టు స్పందించి కార్మికుడికి చెల్లించవలసిన మొత్తం వేతన బకాయిలను సకాలంలో చెల్లించాలని జిల్లా లేబర్ డిపార్ట్ మెంట్ ఆఫీసర్లకు ఆదేశాలు ఇచ్చారని అన్నారు. కాని కోర్టు ఆదేశాలను అమలు పరచకుండా నిర్లక్ష్యం వహించారని తెలిపారు. ఈ కేసులో లేబర్ అధికారులు కోర్టు దిక్కరణకు పాల్పడినందున అందరి పై క్రిమినల్ ప్రొసీడింగ్స్ తీసుకోవాలని బాధిత కార్మికుడికి న్యాయం చెయ్యాలని ఆంధ్రప్రదేశ్ హై కోర్టు లో సి సి యాక్ట్ 1971ప్రకారం కేసు దాఖలు చేయడం జరిగిందని కృష్ణ స్వరూప్ పేర్కొన్నారు.

సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఎమ్మెల్యే ముత్తంశెట్టి

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం బంటుపల్లి వారి గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా సభను ఉద్దేశించి మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో సంక్షేమానికి అభివృద్ధికి కలిపి ఇప్పటివరకు 8 కోట్ల 70 లక్షల రూపాయలు ప్రభుత్వం అందించిందని, అలాగే పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి సిసి రోడ్లు సైడ్ కాలువలు అన్నీ కూడా సకాలంలో పూర్తి చేస్తామని, జగనన్న కాలనీలో 82 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేశారు. అలాగే మిగిలిన 82 మంది లబ్ధిదారులకు కూడా ఇక్కడే ఇల్లు స్థలాలు అందిస్తామని ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని బరోసా కల్పిస్తూ జగనన్న కాలనీ స్థలంలో బోర్వెల్స్ వేసి తక్షణమే విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఎంపీడీవో అప్పల నాయుడుకి ఆదేశించారు. అనంతరం లబ్ధిదారులకు 82 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ చేసి, కాలనీ పరిధిలో 63 లక్షల 40 వేల రూపాయలతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి, రామాలయం వద్ద 8 లక్షల రూపాయలతో రోడ్డు పనులను ప్రారంభించారు. శరవేగంగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. స్థానిక సర్పంచ్ కోన పైడ్రాజు శ్రీను మాట్లాడుతూ గత 20 సంవత్సరాలు నుంచి పంచాయతీకి ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని జగనన్న ప్రభుత్వంలో ఇల్లు పట్టాలు అందించామన్నారురు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హేమంత్ కుమార్, ఎంపీడీవో అప్పలనాయుడు, హౌసింగ్ ఏఈ శ్యామ్, స్థానిక సర్పంచ్ కోన పైడిరాజు శ్రీనివాసరావు, మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, జడ్పిటిసి కోరాడ వెంకటరావు,వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, ఎంపీటీసీ కోరాడ సూర్యకుమారి రాంబాబు, బి ఆర్ బి నాయుడు, మహంతి శివాజీ, ఉప సర్పంచులు చందక అప్పలరాజు జి.సూర్యనారాయణ, కోన అప్పలరాజు, మీసాల శ్రీను, వార్డ్ మెంబర్లు, లక్ష్మీ కుమార్లి, తదితరులు పాల్గొన్నారు.

వరల్డ్ మాస్టర్స్ అథ్లెటిక్స్‌కు నాగిరెడ్డి

విశాలాంధ్ర - ఎటపాక: వరల్డ్ మాస్టర్స్ అథ్లెటిక్స్‌కు వ్యాయమ ఉపాధ్యాయుడిగా నాగిరెడ్డి ఎంపికయ్యారు. ఎటపాక మండలం నల్లకుంట గిరిజన ఆశ్రమ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. 5వ జాతీయ మాస్టర్ అథ్లెటిక్ ఛాంపియన్స్ 2024 ఈనెల 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు తెలంగాణలోని హైదరాబాద్ లో గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన పోటీల్లో నాగి రెడ్డి పిజికల్ డైరెక్టర్ 30సం. నుండి 100సం. వరకు వివిధ రకాల ఏజ్ గ్రూప్ లో తాను 45సం.షాట్ పుట్, గోల్డ్ మెడల్, జవాలిన్ త్రో సిల్వర్ మెడల్ సాధించారు. రాబోయే వరల్డ్ మాస్టర్స్ అథ్లెటిక్స్‌కి నాగిరెడ్డి ఎంపికయ్యారు. వారిని ప్రధానోపాధ్యాయులు సీతారాములు, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తా

విశాలాంధ్ర - పాయకరావుపేట: పాయకరావుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు ఎమ్మెల్యేగా గెలిపించి అవకాశం కల్పించాలని వైసిపి నియోజకవర్గ ఇంచార్జ్ కంబాల జోగులు కోరారు. మండలంలోని మంగవరం, అరట్ల కోట గ్రామాల్లో ఆయన పర్యటించారు. నాయకులు, కార్యకర్తలతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కంబాల జోగులు మాట్లాడుతూ ఇప్పటికే మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందినట్లు తెలిపారు. మరోసారి అవకాశం కల్పిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, వైసిపి జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయి బాబా, జడ్పిటిసి లంక సూర్యనారాయణ, ఇసరపు తాతారావు, జగతా శ్రీను, వంగలపూడి రామారావు, గూటూరు రామ గోవింద్, దేవవరపు రాజేష్ ఖన్నా, పన్నీరు పాపారావు, బి.శ్రీదేవి, గెద్దమూరి శ్రీనివాసరావు, తూము రాజబాబు, దేవవరపు నాగభూషణం, పెనుముచ్చు నాగేశ్వరావు, పి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో చేరికలు

విశాలాంధ్ర - ఎటపాక : ఎటపాక మండలం కన్నయి గూడెం లోజనసేన పార్టీ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుంచి భారీగా చేరారు. మండలంలో కన్నయి గూడెం, శ్రీరామ్ నగర్ కాలనీలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరించారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ మీద నమ్మకంతో సుమారుగా 150 కుటుంబాలు సోమవారం జనసేనలో చేరారు. వారిలో సీనియర్ నాయకులు వార్డు మెంబర్ వారిని జనసేన తెలుగుదేశం సమన్వయకర్త కుర్ల రాజశేఖర్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు మారాసు గంగాధర్, రంపచోడవరం మండల అధ్యక్షులు పాపోలు శ్రీనివాసరావు, జనసేన సీనియర్ నాయకులు పయ్యావుల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు గోవిందు వెంకట్, మందా సుబ్రహ్మణ్యం సీనియర్ నాయకులు కొమ్ము వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో వైసీపీ సర్పంచ్ చేరిక

విశాలాంధ్ర - పరవాడ: మండలంలోని పి.బోనంగి గ్రామ సర్పంచ్ బండారు కల్పనా రాజ శేఖర్ బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు ఆయిన తన అనుచరులతో కలిసి సోమవారం బిజెపీలో చేరారు. అనకాపల్లి పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనకాపల్లి పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టాభి ప్రసాద్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల అప్పారావు, మండల అధ్యక్షుడు పిల్లా సతీష్, పార్టీ సీనియర్ నాయకుడు బండారు రామునాయుడు, దాలిబోయిన సంజీవరావు, కిసాన్ మార్చా అధ్యక్షుడు సతీష్ రాజ్ పాల్గొన్నారు.

కొత్త రోడ్డు వేసి ప్రజల ప్రాణాలు కాపాడాలి

విశాలంధ్ర - అచ్యుతాపురం: అచ్యుతాపురం నుండి అనకాపల్లి వెళ్లే గుంతలు పడిన రోడ్డును యుద్ధ ప్రాతిపదికన కొత్త రోడ్డు వేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని ప్రజా సంఘాలు, అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో మండలంలో అచ్యుతాపురం జంక్షన్ కొండకర్ల, హరిపాలెం, తిమ్మరాజుపేట గ్రామాల్లో మంగళవారం మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ రోడ్లో అనకాపల్లి ప్రయాణించాలంటేనే ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని వెంటనే కొత్తరోడ్డు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్డు సాధన కమిటీ కన్వీనర్ కే.రామ సదాశివరావు, కర్రీ అప్పారావు, బుద్ధ రంగారావు, రామ్ కుమార్, తెలుగు యువత నాయకులు పురె రాజు, మాజీ సర్పంచ్ చొప్ప రమణ, రామకృష్ణ, తోపుదుబండ్ల సంఘం నాయకులు యు.చిన్నారావు, ఆటో యూనియన్ నాయకులు సిఐటియు నాయకులు సోమునాయుడు, సిపిఎం కన్వీనర్ ఆర్.రాము తదితరులు పాల్గొన్నారు.

జీపు బోల్తా... ఇద్దరు మృతి

విశాలాంధ్ర - చింతపల్లి: జీపు బోల్తా పడిన దుర్ఘటనలో ఇద్దరు మృతి చెందగా పలువురు గాయాల పాలయ్యారు. మండలంలోని కుడుముసారి పంచాయతీ శివారు గ్రామాలైన సంపంగిపుట్టు, భీమన పల్లి తమ్మంగుల పంచాయతీ ధోని పొలాల సరిహద్దులో ప్రయాణి కులతో వెళుతున్న జీపు అదుపుతప్పి బోల్తా పడడంతో ఇరువురు మృత్యువాత పడ్డారు. ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం సోమవారం అన్నవరం వారపు సంతకు వచ్చి నిత్యవసర సరుకులు కొనుగోలు చేసుకుని తిరుగు ప్రయాణంలో జీపుపై వెళు న్న ప్రయాణికులు జీపు అదుపుతప్పి బోల్తా పడడంతో సంఘటన స్థలం లోనే జర్త పెద్దమ్మి (65) మృతి చెందగా, తీవ్ర గాయాలైన క్షతగాత్రులను హుటా హుటీనా లోతుగడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం పాడేరు ఏరియా ఆసుపత్రికి తరలించే క్రమంలో మరొక వ్యక్తి వంతల అప్పారావు (50) మృతి చెందాడు. మరో ముగ్గురికి కాళ్లు చేతులు విరిగినట్లు సమాచారం, తీవ్ర గాయాలైన గాయాల పాలైన క్షతగాత్రులను మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం పాడేరు ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్నారు.

డీఎస్సీలో అప్రంటిస్ విధానాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం యుటిఎఫ్ ఆధ్వర్యంలో అప్రంటిస్ విధానాన్ని పునరుద్ధరిస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులకు నిరసనగా జీవో కాపీలను దగ్ధం చేయడం జరిగింది. యుటిఎఫ్ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.ఆర్.అంబేద్కర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సుదీర్ఘకాలం పోరాడి రద్దు చేయించుకున్న అప్రంటిస్ విధానాన్ని తిరిగి పునరుద్ధరించడం చాలా దుర్మార్గపు చర్య అని ఇప్పటికే ఆరేళ్లుగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల కాక, అతి తక్కువ సంఖ్యలో నోటిఫికేషన్ వెలువడటంతో తీవ్ర ఆందోళనలో ఉన్న నిరుద్యోగ ఉపాధ్యాయులకు అప్రెంటిషిప్ పునరుద్ధరణ అనేది మరింత ఆందోళన కలిగించే అంశం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు జగన్మోహన్,మండల కోశాధికారి గిడుతూరి రాజా,రమ్య,శుభలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

విశాలాంధ్ర - జీకేవీధి: జీకే వీధి మండలానికి చెందిన వంతల లక్ష్మి అనారోగ్యానికి గురైన నేపథ్యంలో ముఖ్య మంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆమెకు సీఎం సహాయ నిధి కింద లక్ష రూపాయలను మంజూరు చేశారు. దీనికి సంబంధించిన చెక్కును పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా బాధితురాలికి సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సహకారం అందించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్, వైస్ ఎంపీపీ ఆనంద్, చింతపల్లి మండల పార్టీ అధ్యక్షులు మోరి రవి, అల్లాడ నగేష్, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.